క్లుప్తంగా

57 మందికి వైద్య పరీక్షలు



ఫిరంగిపురం: మండలంలోని వేములూరిపాడు గ్రామంలోని డాక్టర్ వైఎస్సార్ హెల్త్ వెల్‌నెస్ సెంటర్లో శుక్రవారం ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్‌లో భాగంగా ఫిరంగిపురం పీహెచ్‌సీ ఆధ్వర్యంలో వైద్య శిబిరం నిర్వహించారు. 57 మందికి పీహెచ్‌సీ వైద్యురాలు శ్వేత వైద్య పరీక్షలు చేసి నెలకు సరిపడా మందులు అందజేశారు. గర్భిణులు, బాలింతలు శీతాకాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, పోషకాహారం, రక్తహీనత తొలగేందుకు తీసుకోవాల్సిన ఆహారం గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో ఎంఎల్‌హెచ్‌పీ స్వప్న, ఏఎన్‌ఎం ఆర్, ఆంథోని రాణి, మేల్ హెల్త్ అసిస్టెంట్ బాబురావు, ఆశ కార్యకర్తలు పద్మ, శాంతరాణి, శాంతకుమారి, జోజమ్మ, సుజాత పాల్గొన్నారు.

విద్యుత్ శాఖ ఏఈగా దుర్గాప్రసాద్



ఫిరంగిపురం: మండల విద్యుత్ శాఖ ఏఈగా పల్లెకోన దుర్గాప్రసాద్ శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. ఇప్పటి వరకు ఇక్కడ పనిచేసిన పుల్లారెడ్డి బదిలీపై డోగిప్రర్రు సబ్‌స్టేషన్‌కు వెళ్లడంతో సబ్ ఇంజినీర్ చంద్రశేఖర్ ఇన్‌చార్జిగా వ్యవహరిస్తున్నారు. కాగా దుర్గాప్రసాద్ బదిలీలో భాగంగా విశాఖపట్నం నుంచి ఇక్కడకు వచ్చారు. ఇన్‌చార్జి ఏఈగా బాధ్యతలు నిర్వహిస్తున్న సబ్ ఇంజినీర్ చంద్రశేఖర్ దుర్గాప్రసాద్‌కు బాధ్యతలు అప్పగించారు. సిబ్బంది ఏఈని కలిసి అభినందనలు తెలిపారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

తాడికొండ: మోతడక 33/11 కేవీ విద్యుత్ ఉపకేంద్రం పరిధిలో విద్యుత్ లేన్ల మరమ్మతులు కారణంగా శనివారం విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని విద్యుత్ ఏఈ మల్లికార్జునరావు శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు మోతడక, నిడుముక్కల, ముక్కామల, బేజాత్‌పురం, పాములపాడు, రావెల, లచ్చన్నగుడిపూడి గ్రామాలకు గృహ, వ్యవసాయ విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని వెల్లడించారు.

నిడుముక్కలలో వ్యవసాయ కళాశాల విద్యార్థులు

నిడుముక్కల(తాడికొండ): గ్రామీణ వ్యవసాయ కృషి అనుభవ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం బాపట్ల వ్యవసాయ కళాశాల విద్యార్థులు నిడుముక్కల గ్రామాన్ని సందర్శించారు. గ్రామ రైతులతో కలిసి వివిధ రకాల పంటలను పరిశీలించారు. ఆయా నేలల స్వభావాన్ని వివరించి, పంట అనుకూలతను తెలియజేశారు. అనంతరం నిడుముక్కల గ్రామ చిత్రపటాన్ని నేలపై వేశారు. పలువురు రైతులు, వ్యవసాయ కళాశాల విద్యార్థులు పాల్గొన్నారు.

వీధి కుక్కల బెడదను నియంత్రించండి



తాడికొండ: గ్రామాల్లోని వీధి కుక్కల బెడద నియంత్రణకు చర్యలు తీసుకోవాలని ప్రజా సంకల్ప వేదిక రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఏరువ అంజిరెడ్డి కోరారు. ఈ మేరకు పలువురు సభ్యులతో కలిసి తాడికొండ ఎంపీడీవోకు వినతిపత్రం అందజేశారు. చిన్నారులు, మహిళలు, వృద్ధులపై దాడులు చేస్తున్నాయన్నారు. అనేక మంది కుక్క కాటుకు గురై ఆస్పత్రుల పాలవుతున్నారని తెలిపారు. ప్రత్యేక స్టెరిలైజేషన్ చేయాలని కోరారు. ఆయన వెంట రైతు సంఘం నాయకులు చింతల భాస్కరరావు, సానికొమ్ము సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

వంటపాత్రల పంపిణీ



తెనాలి: రూరల్ మండల గ్రామం కొలకలూరులో కొమ్మమూరు కాల్వకట్టపై నివసిస్తున్న సంచార జాతులకు చెందిన 50 కుటుంబాలకు శుక్రవారం స్టీలు వంటపాత్రలు పంపిణీ చేశారు. ఐఆర్‌టీఎస్ అధికారి భరత్‌భూషణ్–నళిని దంపతుల పెళ్లిరోజు, గ్రేస్ ఫౌండేషన్ అధినేత కై తేపల్లి షాలేమ్‌రాజు సతీమణి జ్యోత్స్న జన్మదినం రోజున ఈ సేవా కార్యక్రమాన్ని చేశారు. యడ్లపల్లి రవికిరణ్, సుద్దపల్లి మురళీధర్, కరుణా నిలయం ప్రార్థనమందిరం పాస్టర్ ఎం.చంద్రబాబు, కోడూరి మోజెస్, మంచికలపూడి వెంకటేశ్వరరావు, పొన్నెకంటి చక్రవర్తి, సుద్దపల్లి ఫణిధర్, శీలం వినియకుమార్, సుద్దపల్లి అంబేడ్కర్, కంభం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రతి కార్యకర్తకూ గుర్తింపు

వైఎస్సార్ సీపీ సమన్వయకర్త వనమా బాల వజ్రబాబు



మాట్లాడుతున్న సమన్వయకర్త వజ్రబాబు

తాడికొండ: పార్టీ కోసం పనిచేసిన ప్రతి కార్యకర్త, నాయకుడికి వైఎస్సార్ సీపీలో తప్పక గుర్తింపు ఉంటుందని ఆ పార్టీ తాడికొండ నియోజకవర్గ సమన్వయకర్త, గుంటూరు నగర డిప్యూటీ మేయర్ వనమా బాల వజ్రబాబు(డైమండ్ బాబు) అన్నారు. గుంటూరులోని మల్లికార్జునపేటలో ఉన్న తన కార్యాలయంలో శుక్రవారం సాయంత్రం పార్టీ మేడికొండూరు మండల నాయకులు, కార్యకర్తల ఆత్మీయ సమావేశం నిర్వహించారు. వైఎస్సార్ సీపీకి కార్యకర్తలే పునాదులని, సమష్టిగా పనిచేసినందునే 2019 ఎన్నికల్లో పార్టీ అఖండ విజయం లభించిందన్నారు. పార్టీ సమన్వయకర్తగా నాయకులకు, కార్యకర్తలకు ప్రతి నిత్యం అందుబాటులో ఉంటానన్నారు. ఏ సమయంలోనైనా తనను సంప్రదించవచ్చన్నారు. ఈ నెల 30వ తేదీలోగా గ్రామ కమిటీల ఎంపిక ప్రక్రియ పూర్తి చేసేందుకు నాయకులు, కార్యకర్తల సంపూర్ణ సహకారం అవసరమని వజ్రబాబు స్పష్టం చేశారు. సీనియర్లతో తాత్కాలిక కమిటీ ఏర్పాటు చేసి, ముందుకెళ్లడం జరుగుతుందన్నారు. పార్టీ మండలాధ్యక్షుడు తాళ్లూరు వంశీ అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో వివిధ విభాగాల నాయకులు షేక్ మస్తాన్, షేక్ రబ్బానీ, అల్లు శ్రీనివాసరెడ్డి, కోకా అర్జునరావు, చంటి బాజీ, రస్ హుస్సేన్, బొడ్డు చిన్న సాంబయ్య, ముత్యాల బాలస్వామి, షేక్ అబ్దుల్లా, అబ్బాస్, పలు గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

వ్యాపార రంగంలో మహిళలకు అపార అవకాశాలు



కరపత్రాన్ని ఆవిష్కరిస్తున్న ఎంపీడీఓ సమతావాణి, సంస్థ సభ్యులు

తాడికొండ: వ్యాపార రంగంలో మహిళలకు అపార అవకాశాలు ఉన్నాయని, బ్యాంకుల సహకారంతో రుణాలు పొంది కుటుంబాలను ఆర్థికంగా అభివృద్ధి చేసుకోవాలని ఎంపీడీవో కె.సమతావాణి సూచించారు. ల్యాంప్ సంస్థ ఆధ్వర్యంలో ఎంపీడీవో కార్యాలయంలో డిపాజిటర్స్ ఎడ్యుకేషన్ అండ్ అవేర్ నెస్‌పై ఒక రోజు వర్క్‌షాపు శుక్రవారం నిర్వహించారు. సంస్థ డైరెక్టర్ కొండపల్లి సాల్మన్ మాట్లాడుతూ 1985–86లో బంగ్లాదేశ్‌లో స్వయం సహాయక సంఘాలు ప్రారంభమయ్యాయని, కానీ ఇప్పుడు భారతదేశంలోని మహిళా పొదుపు సంఘాలు ప్రపంచంలోనే ముందు వరుసలో ఉన్నాయన్నారు. ఎస్‌బీఐ మేనేజర్ డి.వెంకటేష్ మాట్లాడుతూ పొదుపు చేసే ప్రతి ఖాతాదారుడు పీఎం జీవన జ్యోతి, సురక్షా లాంటి బీమా పాలసీలు కలిగి ఉండాలనేది రిజర్వ్ బ్యాంకు ఉద్దేశమన్నారు. సీజీజీబీ మేనేజర్ జి.పరమేశ్వరరెడ్డి, యూనియన్ బ్యాంక్ ఫీల్డ్ ఆఫీసర్ అజయ్, బ్యాంక్ ఆఫ్ బరోడా పీవో లక్ష్మీ ప్రియాంక, ల్యాంప్ సంస్థ రిసోర్స్ పర్సన్ ఆర్ వెంకటేశ్వరరావు, షేక్ బాజీ, ఏపీఎం సాంబశివరావు, విజయ్ భాస్కర్, స్త్రీ నిధి మేనేజర్ వెంకటేశ్వరరావు, డ్వాక్రా సంఘాల మహిళలు, రైతులు పాల్గొన్నారు.

రైతు సేవా కేంద్రం సిబ్బందికి శిక్షణ



సిబ్బందికి శిక్షణ ఇస్తున్న అధికారులు

మంగళగిరి: పట్టణంలోని వ్యవసాయ శాఖ సబ్ డివిజన్ కార్యాలయంలో శుక్రవారం వ్యవసాయ శాఖ సిబ్బందికి శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి నున్న వెంకటేశ్వర్లు మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సిబ్బంది , శాస్త్రవేత్తలు నిత్యం రైతులకు అందుబాటులో ఉంటూ తగిన సూచనలు సలహాలు ఇస్తారని తెలిపారు. రైతులు వారి సలహాలు తీసుకుని వ్యవసాయంలో జాగ్రత్తలు తీసుకుని పంటలు సాగు చేయాలన్నారు. ఏడీఏ గాయం శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ వ్యవసాయ శాఖ సిబ్బంది ఎప్పటికప్పుడు అధికారులు సలహాలు తీసుకుని రైతులకు వివరించాలన్నారు. రైతులు వ్యవసాయ శాఖ సిబ్బంది సలహాలు తీసుకుని రబీ పంట వివరాలు నమోదు చేసుకుని సాగుదారుల వివరాల సిబ్బంది నమోదు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో డీఆర్‌సీ సహాయ సంచాలకులు ఎం.హైమావతి, డీఏటీటీసీ సెంటర్ సీనియర్ శాస్త్రవేత్త డాక్టర్ ఎం.వెంకటరాములు, కో–ఆర్డినేటర్ డాక్టర్ ఎస్.వెంకటలక్ష్మి, వ్యవసాయ శాఖ అధికారులు జెడ్ శైలజారాణి, ఏ శ్రీనివాసులు, పి.నరసింహారావు, శ్రీ రంజని వ్యవసాయ శాఖ సిబ్బంది పాల్గొన్నారు.

మాజీ మంత్రి ఎంఎస్ఎస్‌కు ఘన నివాళి



మంగళగిరి: మాజీ మంత్రి ఎంఎస్ఎస్ కోటేశ్వరరావు 23వ వర్ధంతిని టీడీపీ నాయకులు శుక్రవారం నిర్వహించారు. పార్టీ కార్యాలయంతో పాటు గౌతమ బుద్ధా రోడ్డులో గల ఎమ్మెస్సెస్ విగ్రహానికి పూలమాలలు వేసి, నివాళులర్పించారు. పద్మశాలీయ కార్పొరేషన్ చైర్మన్ నందం అబద్దయ్య, టీటీడీ బోర్డు సభ్యురాలు తమ్మిశెట్టి జానకీదేవి, ఏపీ ఎంఎస్ఐడీసీ చైర్మన్ చిల్లపల్లి శ్రీనివాసరావు, సీపీఎం, సీపీఐ నాయకులు జొన్నాదుల వీరరాఘవులు, కంచర్ల కాశయ్య పాల్గొన్నారు.

ఖాళీ కంచాలతో సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల నిరసన



ఖాళీ కంచాలతో నిరసన వ్యక్తం చేస్తున్న ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు

తాడేపల్లిరూరల్ : తాడేపల్లి పట్టణ పరిధిలోని బ్రహ్మానందపురం ఏసీసీ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికులు తమకు న్యాయం చేయాలని కోరుతూ శుక్రవారం ఖాళీ కంచాలతో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వైఎస్సార్ టీయూ నాయకులు దర్శి రమేష్ మాట్లాడుతూ కార్మికులు చేస్తున్న న్యాయమైన పోరాటానికి మద్దతు తెలియజేస్తున్నామన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యను పరిష్కరించాలని కోరుతున్నామన్నారు. సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల ఆకలి కేకలు యాజమాన్యం గుర్తించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు బూరగ వెంకటేశ్వర్లు, ఐఎఫ్‌టీయూ న్యూ నాయకులు కె. ఆదినారాయణ, యూనియన్ నాయకులు కూరపాటి స్టీవెన్, బి.అంకయ్య, ఎస్కే భాష, సుబ్బారావు, రమాదేవి, నవనీతం, శారద, సారమ్మ, సామ్రాజ్యం, దుర్గాంబ, యెహోషువా, సాంబయ్య, సూర్యప్రకాష్ పాల్గొన్నారు.

విద్యార్థులకు ఒకేషనల్ ఫీల్డ్ విజిట్

తాడేపల్లిరూరల్ : తాడేపల్లి పట్టణ పరిధిలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థులకు ఒకేషనల్ ఎడ్యుకేషన్‌లో భాగంగా ఆటోమోటివ్ ట్రేడ్ నందు శుక్రవారం ఫీల్డ్ విజిట్ నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు తాతిరెడ్డి, ఒకేషనల్ ట్రైనర్ అరవింద్ మాట్లాడుతూ ఐసీఏ ఎడ్యుకేషనల్ స్కిల్స్ ఆధ్వర్యంలో వడ్డేశ్వరంలోని కేఎల్ యూనివర్శిటీని సందర్శించారని, ప్రత్యక్ష అనుభవాలకు ఇలాంటి ఫీల్డ్ విజిట్‌లు ఉపయోగపడతాయన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు పర్వీన్ సుల్తానా, ఎం.రాధ విద్యార్థులు పాల్గొన్నారు.

చలో గుంటూరు సభను జయప్రదం చేయండి

రైతు సంఘం జిల్లా అధ్యక్షుడు జొన్న శివశంకరరావు



మాట్లాడుతున్న జొన్న శివశంకరరావు

తాడేపల్లిరూరల్ : ఈ నెల 26న గుంటూరులో నిర్వహించనున్న ప్రదర్శన సభను జయప్రదం చేయాలని రైతు సంఘం జిల్లా అధ్యక్షులు జొన్న శివశంకరరావు పిలుపునిచ్చారు. శుక్రవారం ఉండవల్లి ప్రజా సంఘాల కార్యాలయంలో కె.ఈశ్వరరెడ్డి అధ్యక్షత సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జొన్న శివశంకరరావు మాట్లాడుతూ రైతులు పండించిన పంటకు మద్దతు ధర చట్టం తీసుకురావాలని, ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్న కార్మిక చట్టాలను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తూ నాలుగు లేబర్ కోడ్‌లను తీసుకువచ్చిందన్నారు. కనీస వేతనాలను అమలు పరచడం లేదని, ప్రభుత్వ రంగ సంస్థలని కార్పొరేట్ సంస్థల విక్రయిస్తోందని విమర్శించారు. కౌలు రైతులకు భూయజమానితో సంబంధం లేకుండా కార్డులు ఇచ్చి బ్యాంకు రుణాలు అందించాలని కోరారు. 50 ఏళ్లు దాటిన కార్మికులకు రూ.10 వేల పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ సమావేశంలో నాయకులు టి.బక్కిరెడ్డి, పెద్దిశెట్టి వీరాస్వామి, రామారావు, గాంధీ, ఇమ్మానుయేల్, రాజు, కోటేశ్వరరావు, రామకృష్ణ పాల్గొన్నారు.

పేదలకు ఇళ్ల స్థలాలివ్వండి



వీఆర్‌వో సంధ్యకు వినతిపత్రం అందజేస్తున్న సీపీఐ నాయకులు, మహిళలు

తాడేపల్లిరూరల్ : తాడేపల్లి పట్టణ, రూరల్ పరిధిలోని ఇళ్లులేని నిరుపేదలకు ఇళ్లు మంజూరు చేయాలని కోరుతూ తాడేపల్లి పట్టణ పరిధిలోని 6వ సచివాలయంలో వీఆర్‌వో సంధ్యకు శుక్రవారం సీపీఐ నియోజకవర్గ సహాయ కార్యదర్శి కంచర్ల కాశయ్య, తాడేపల్లి పట్టణ సహాయ కార్యదర్శి తుడిమెల్ల వెంకటయ్య ఆధ్వర్యంలో మహిళలు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా కంచర్ల కాశయ్య మాట్లాడూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికల్లో ఇచ్చిన హామీని వెంటనే అమలు చేయాలని, పట్టణాల్లో నివసించే పేదలకు రెండు సెంట్లు, గ్రామీణులకు మూడు సెంట్లు ఇంటి స్థలంతో పాటు ఇంటి నిర్మాణానికి రూ.5 లక్షలు ఇచ్చి పేదలను ఆదుకోవాలని విజ్ఞప్తి చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో పేద ప్రజలు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

బాధితురాలికి న్యాయం చేయాలి



నిరసన నిర్వహిస్తున్న ఐద్వా నాయకురాళ్లు, మహిళలు

తాడేపల్లిరూరల్ : విశాఖపట్నంలో అత్యాచారానికి గురైన బాధితురాలికి న్యాయం చేయాలని అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం (ఐద్వా) ఆధ్వర్యంలో శుక్రవారం తాడేపల్లి పట్టణ పరిధిలోని సుందరయ్యనగర్‌లో నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఐద్వా నాయకురాలు సుధ మాట్లాడుతూ సమాజంలో రానురాను నైతిక విలువలు దిగజారుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. విశాఖపట్నంలో ఘాతుకానికి పాల్పడిన నేరస్తులను ఫాస్ట్‌ట్రాక్ కోర్టు ద్వారా విచారించి శిక్ష పడేవిధంగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో ఉష, గిరిజ, శ్రీవాణి, అనిత, మని, ధనలక్ష్మి పాల్గొన్నారు.

జిల్లా వైద్యశాలలో పర్యటించిన సీడీసీ బృందం



జిల్లా వైద్యశాల అధికారులతో సీడీసీ బృందం

తెనాలిఅర్బన్: సెంటర్స్ ఫర్ డీసీజ్ కంట్రోల్ (సీడీసీ) బృందం తెనాలి జిల్లా వైద్యశాలలో శుక్రవారం పర్యటించింది. జిల్లా వైద్యశాలలో ఏర్పాటు చేసిన క్యాన్సర్ స్క్రీనింగ్ సెంటర్‌ను పరిశీలించి పని తీరును అడిగి తెలుసుకున్నారు. ఇప్పటి వరకు 2,143 మంది మహిళలకు క్యాన్సర్ స్క్రీనింగ్ చేయడం జరిగిందని, అందులో ఇద్దరికి క్యాన్సర్ ఉన్నట్లు నిర్ధారణ అయినట్లు అధికారులు తెలిపారు. అలాగే వైద్యశాలలోని పలు విభాగాలను వారు పరిశీలించి అక్కడ అందిస్తున్న సేవలపై ఆరా తీశారు. కార్యక్రమంలో సీడీసీ జాతీయ డిప్యూటీ డైరెక్టర్ లోరీ ఫుల్లర్, ల్యాబ్ అడ్వయిజర్ డాక్టర్ రాజీవ్ శర్మ, కో–ఆర్డినేటర్ డాక్టర్ రాజేంద్రప్రసాద్, షేక్ ఇండియా అధికారులు లోకేష్, మహేష్‌కుమార్, డాక్టర్ మహా లింగం, జిల్లా వైద్యశాల సూపరింటెండెంట్ డాక్టర్ సౌభాగ్యవాణి, వివిధ విభాగాల మెడికల్ ఆఫీసర్‌లు డాక్టర్ రమ్యకృష్ణ, డాక్టర్ స్నేహ, డాక్టర్ హరిణి, తదితరులు పాల్గొన్నారు.

రేపు హార్ట్‌ఫుల్ నెస్, శ్రీరామచంద్ర మిషన్ వేడుకలు

తెనాలి: హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ, శ్రీరామచంద్ర మిషన్ –ఏపీ ఐసీ–03 జోన్ ఆధ్వర్యంలో, ఈనెల 24న రూరల్ మండలగ్రామం కొలకలూరులోని ఆశ్రమంలో జరగనున్న వేడుకల్లో అభ్యాసులంతా పాల్గొనాలని ఆ సంస్థ జోనల్ కో–ఆర్డినేటర్ ఎస్.రామకోటేశ్వరరావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. 1945లో హార్ట్ ఫుల్‌నెస్ సంస్థను స్థాపించిన పూజ్యశ్రీ బాబూజీ మహరాజ్ (షాజహాన్‌పూర్, యూపీకి చెందిన శ్రీ రామచంద్ర) 125వ జయంతిని పురస్కరించుకుని ఈ సంవత్సరం పొడవునా ప్రపంచవ్యాప్త అభ్యాసులు వారి వారి ఆశ్రమాల్లో వేడుకలు జరుపుతున్నట్టు తెలియజేశారు. ఇదే సందర్భంగా ఈ జోన్ పరిధిలోని అభ్యాసులందరూ 24న కొలకలూరు జోనల్ ఆశ్రమంలో రోజంతా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్టు తెలిపారు. పచ్చని పరిసరాలు, స్వచ్ఛమైన వాతావరణంలో అభ్యాసులందరూ ధ్యానించి, సంస్థకు చెందిన మాస్టర్, మిషన్, మెథడ్ విశేషాలపై మరింత అవగాహనను పెంచుకోవాలని సూచించారు. వేడుకలు ఉదయం 7:30 కి ప్రారంభమై, సాయంత్రం 5 గంటల వరకు జరుగుతాయని వివరించారు.

హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్ చేయరా?

సచివాలయ ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తం చేసిన కమిషనర్



ఉద్యోగులపై ఆగ్రహం వ్యక్తం చేస్తున్న కమిషనర్ శేషన్న

తెనాలిఅర్బన్: ప్రభుత్వం హౌస్ హోల్డ్ జియో ట్యాగింగ్ సర్వేను వేగవంతం చేయాలని ఆదేశించింది. కానీ సచివాలయ ఉద్యోగులు కొందరూ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ ప్రభుత్వ ఆదేశాలను అమలు చేయడం లేదు. ఇది మంచి పద్ధతి కాదంటూ మున్సిపల్ కమిషనర్ బండి శేషన్న ఆగ్రహం వ్యక్తం చేశారు. గంగానమ్మపేట భవనంవారి వీధిలోని సచివాలయాన్ని శుక్రవారం ఆయన ఆకస్మికంగా తనిఖీ చేశారు. జియో ట్యాగింగ్ విధులకు వెళ్లకుండా ఉద్యోగులు అక్కడ ఉండటాన్ని గమనించిన ఆయన అసహనం వ్యక్తం చేశారు. రికార్డులు పరిశీలించి సర్వేను వేగవంతం చేయాలని, లేని పక్షంలో చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఆయన వెంట పలువురు మున్సిపల్ ఉద్యోగులు ఉన్నారు.

న్యాయవాదుల విధుల బహిష్కరణ



కోర్టు వెలుపల నిరసన వ్యక్తం చేస్తున్న న్యాయవాదులు

తెనాలిరూరల్: తెనాలి బార్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శుక్రవారం న్యాయవాదులు తమ విధులను శుక్రవారం బహిష్కరించారు. తమిళనాడు రాష్ట్రం కృష్ణగిరి జిల్లాలోని హోసూరు పట్టణంలో న్యాయవాది కణ్ణన్‌ను దుండగుడు దారుణంగా హత్య చేయడం, విశాఖ జిల్లాలో న్యాయ విద్యార్థినిపై జరిగిన అత్యాచార ఘటలను నిరసిస్తూ విధులు బహిష్కరించారు. ఈ సందర్భంగా కోర్టు ప్రధాన ద్వారం వద్ద నిరసన తెలియజేశారు. వారు మాట్లాడుతూ, న్యాయవాదులపై దాడులు, అత్యాచారాలు జరగడం బాధాకరమన్నారు. ఇటువంటి దారుణాలను ఖండిస్తున్నామని, నిందితులను కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు బేతాళ ప్రభాకర్, కార్యదర్శి హరిదాసు గౌరీ శంకర్, వైస్ ప్రెసిడెంట్ అన్నం పిన్నారావు, కార్యవర్గ సభ్యులు, సీనియర్ న్యాయవాదులు మందలపు వేణుగోపాలరావు, తాడిబోయిన శ్రీనివాసరావు, గుమ్మడి రవిరాజు, ప్రభావతి, శారద, పుణ్యవతి, కోర్టు గుమస్తాలు పాల్గొన్నారు. న్యాయవాది కణ్ణన్ మృతికి సంతాపం తెలియజేస్తూ నివాళులర్పించారు.

బ్యూలా మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో సేవలు

తెనాలి: పేద పిల్లలకు ఆర్థిక సాయం, స్కూలు పిల్లలకు బుక్స్, మెటీరియల్స్, బస్టాండు, రైల్వే స్టేషన్, మురికివాడల్లోని అనాధలకు భోజనం పంపిణీ లాంటి పలు సేవలను అందిస్తున్న బ్యూలా మినిస్ట్రీస్ సంస్థ ఆధ్వర్యంలో శుక్రవారం వివిధ సేవా కార్యక్రమాలను నిర్వహించారు. పలువురు పిల్లలకు రకరకాల బహుమతులు అందజేశారు. వందలాది మందికి భోజనం పెట్టారు. దైవసేవకులు పలువురు పాల్గొని వాక్యసందేశాలను ఇచ్చారు. పలువురు పెద్దలకు సత్కారం చేశారు. ఆరాధ్య ఏంజెల్ తొలి జన్మదిన వేడుక సందర్భంగా ఈ కార్యక్రమాలను జరిపారు. భానుప్రసాద్, ప్రభుదాస్, జాన్ బాబు వాక్యసందేశం ఇచ్చినవారిలో ఉన్నారు.

నిర్మల్ హృదయ్‌లోకి మతిస్థితిమితం లేని వృద్ధురాలు



నిర్మల్ హృదయ్ ప్రతినిధులతో అధికారులు

తెనాలి: మతిస్థిమితం లేకుండా ఒంటరిగా సంచరిస్తున్న అంజమ్మ అనే వృద్ధురాలిని గుంటూరులోని నిర్మల్ హృదయ్ (మిషనరీస్ ఆఫ్ ఛారిటీ) అక్కున చేర్చుకుంది. శుక్రవారం రాత్రి తెనాలి వచ్చిన నిర్మల్ హృదయ్ ప్రతినిధులకు మున్సిపల్, రెవెన్యూ అధికారులు అంజమ్మను అప్పగించారు. వృద్ధురాలిని తమ సంరక్షణలో ఉంచుకుని తగిన వైద్యం, ఆహారం అందిస్తామని చెప్పారు. తమతో గుంటూరుకు తీసుకెళ్లారు. పట్టణ చినరావూరుకు చెందినట్టుగా భావిస్తున్న అంజమ్మ అనే వృద్ధురాలిని మూడురోజుల క్రితం ఎవరో తీసుకొచ్చి, స్థానిక మార్కెట్ వంతెన సమీపంలోని బస్‌షెల్టర్ వద్ద వదిలేశారు. తన పేరు అంజమ్మగా చెప్పటం మినహా మరే వివరాలనూ చెప్పలేకపోతోంది. సమాచారం తెలిసిన హెల్పింగ్ సోల్జర్స్ ప్రతినిధి ఇనయ్‌తుల్లా, మిత్రబృందం ఆమెకు దుస్తులు, ఆహారం ఇస్తూ వచ్చారు. ఆమె దీనస్థితిని గమనించిన కొందరు అధికారులకు సమాచారం ఇవ్వటంతో వారు నిర్మల్ హృదయ్‌ను సంప్రదించారు. దీంతో వారు ఇక్కడకు వచ్చారు. మండల తహసీల్దార్ కేవీ గోపాలకృష్ణ, మున్సిపల్ ఆరోగ్య అధికారి డాక్టర్ కేహెచ్ నిర్మల, మెప్మా సీఎంఎం విజయ కుమారి ప్రభృతులు ఆ వృద్ధురాలిని నిర్మల్ హృదయ్ ప్రతినిధులకు అప్పగించారు.

26న ధర్నాలను జయప్రదం చేద్దాం

రైతు కూలీ సంఘం రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొల్లిముంత సాంబశివరావు

తెనాలి: కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల రైతాంగ, కార్మిక, గిరిజన వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా జిల్లా కలెక్టర్ కార్యాలయాల వద్ద ఈనెల 26న జరగనున్న ధర్నాను జయప్రదం చేయాలని రైతు కూలీ సంఘం (ఆం.ప్ర)రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు బొల్లిముంత సాంబశివరావు శుక్రవారం ఒక ప్రకటనలో కోరారు. సంయుక్త కిసాన్ మోర్చా ఇచ్చిన అఖిల భారత పిలుపుతో ఆంధ్రప్రదేశ్ రైతు, వ్యవసాయ కార్మిక, గిరిజన, కార్మిక, వృత్తి సంఘాల సమన్వయ సమితి, ఆంధ్రప్రదేశ్ ట్రేడ్ యూనియన్ అనుబంధ సంఘాల జాయింట్ కమిటీల ఆధ్వర్యంలో ఈ ఆందోళన జరుగుతుందని తెలిపారు.. విజయవంతం చేయాలని సంయుక్త కిసాన్ మోర్చాలోని రైతుకూలీ సంఘం (ఆం.ప్ర), ఏఐఎఫ్‌టీయూ (న్యూ) కోరుతున్నట్టు తెలియజేశారు. స్వామినాథన్ కమిషన్ సిఫార్సు చేసిన విధంగా అన్ని రకాల పంట ఖర్చుల పైన అదనంగా 50 శాతం పెంచి చట్టబద్ధతతో మద్దతు ధరలు ప్రకటించాలనీ, కౌలు రైతుల చట్టంలో భ యజమాని సంతకం ఉండాలన్న నిబంధన తొలగించాలనీ, పంట నష్టం, ధరల పతనం, రుణభారంతో లక్షలాది రైతుల ఆత్మహత్యల నేపథ్యంలో రైతులకు బ్యాంకులు ఇచ్చిన పంట రుణాలు రద్దు చేయాలనీ. కార్మిక వ్యతిరేక, కార్పొరేట్ల అనుకూల నాలుగు లేబర్ కోడ్‌లు రద్దు చేయాలనీ. విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ ప్రైవేటీకరణ ఆపాలనీ, రైతుల, పేదల పాలిట ఉరితాడు కాగల ఎలక్ట్రికల్ బిల్లును ఉపసంహరించాలి...ఇంకా అనేక డిమాండ్లపై ఆందోళన జరుగుతుందని వివరించారు.

డిసెంబరు 16 నుంచి ధనుర్మాస వ్రత దీక్ష



తెనాలి: పట్టణానికి చెందిన శ్రీశరణాగతి గోష్ఠి ట్రస్ట్ ఆధ్వర్యంలో శ్రీనరేంద్ర రామానుజదాస స్వామి ప్రత్యక్ష పర్యవేక్షణలో ధనుర్మాసవ్రత ప్రయుక్త శ్రీకృష్ణ దీక్షా మహోత్సవం నిర్వహించనున్నారు. త్రిదండి చినజీయర్‌స్వామి మంగళాశాసనాలతో డిసెంబరు 16వ తేదీనుంచి జనవరి 13వ తేదీ వరకు ఆర్టీసీ బస్‌స్టేషను నుంచి వీఎస్సార్ కాలేజీ రోడ్డులో యర్రంశెట్టి గంగాధర్, యర్రంశెట్టి రమేష్‌బాబు స్థల ప్రాంగణంలో ఈ వేడుకలు జరుగుతాయి. సంబంధిత కరపత్రాన్ని శుక్రవారం శ్రీశరణాగతి గోష్ఠి కార్యాలయం ఆవరణలో ఆవిష్కరించారు. పెనుగొండ వెంకటేశ్వరరావు, తన్నీరు సీతారామయ్య, బండారు వాసుబాబు, విష్ణుమొలకల శ్యాంసుందరబాబు, విష్ణుమొలకల విజయలక్ష్మి, తన్నీరు శివశంకర్, ఈదర కోటేశ్వరరావు, సోమరౌతు నాగేంద్రం, వాకా విజయలక్ష్మి, వెలివెల శరతి, పట్టెల అరుణ తదితరులు పాల్గొన్నారు.